6:17
epaper.sakshi.com/Vil
సాక్షి

- సాక్షి దినపత్రిక

తెలంగాణ ప్రభుత్వం

## జిల్లా సంక్షేమాధికారి, మహిళా శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, వికారాబాద్ జిల్లా

**నోటిఫికేషన్ నం.164/A/DWO/VKB/2026, తేది: 09.10.2026**

వికారాబాద్ జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ పరిధిలోని ఐసిడిఎస్ ప్రాజెక్టులు (కోడంగల్, మర్పల్లి, పరిగి, తాండూర్, వికారాబాద్)లో ఖాళీగా ఉన్న మొత్తం (102) అంగన్వాడీ టీచర్ల పోస్టులు మరియు (162) అంగన్వాడీ ఆయా పోస్టులు భర్తీకి అర్హత కలిగిన మహిళా అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానించబడుచున్నవి.

ప్రాజెక్టుల వారీగా ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలు

| క్రమ సంఖ్య | ప్రాజెక్ట్ పేరు | అంగన్వాడీ టీచర్ల పోస్టు ఖాళీలు | అంగన్వాడీ ఆయా పోస్టు ఖాళీలు | మొత్తం |
|---|---|---|---|---|
| 01 | కోడంగల్ | 13 | 31 | 44 |
| 02 | మర్పల్లి | 21 | 14 | 35 |
| 03 | పరిగి | 27 | 78 | 105 |
| 04 | తాండూర్ | 23 | 28 | 51 |
| 05 | వికారాబాద్ | 18 | 11 | 29 |
| | మొత్తం | **102** | **162** | **264** |

అంగన్వాడీ టీచర్లు మరియు అంగన్వాడీ ఆయా పోస్టులకు సంబంధించిన అర్హతలు, వయోపరిమితి, స్థానికత, రిజర్వేషన్లు, ఎంపిక విధానం, నిబంధనలు మరియు ఇతర పూర్తివివరాలు **http://wdcw.tg.nic.in** వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి. అంగన్వాడీ కేంద్రంనకు కేటాయించిన రిజర్వేషన్ ప్రకారం, ఆ రిజర్వేషన్‌కు సంబంధించిన మహిళా అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేయవలెను.

**ముఖ్యమైన తేదీలు:** ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం : 10-10-2026

ఆన్‌లైన్ దరఖాస్తుల చివరి తేది : 24-10-2026 సాయంత్రం 5.00 గంటల వరకు.

అభ్యర్థులు **http://wdcw.tg.nic.in** వెబ్‌సైట్ ద్వారా మాత్రమే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవలెను.

ఆన్‌లైన్ దరఖాస్తు చేసిన అభ్యర్థులు, సంబంధిత ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో 26-10-2026 నుండి 01-11-2026 వరకు కార్యాలయ పనివేళలలో తమ దరఖాస్తుతో పాటు అవసరమైన ధృవీకరణ పత్రాలు గెజిటెడ్ అధికారిచే ధృవీకరించిన (Attested) జిరాక్స్ ప్రతులను సమర్పించవలెను.

కేవలం ఆన్‌లైన్ ద్వారా సమర్పించిన దరఖాస్తులు మాత్రమే పరిగణనలోకి తీసుకోబడును.

ఈ నియామక ప్రక్రియకు సంబంధించిన నోటిఫికేషన్‌ను రద్దు చేయుటకు, సవరించుటకు, మార్పులు చేయుటకు లేదా అవసరమైన సూచనలు జారీ చేయుటకు జిల్లా కలెక్టర్/ చైర్మన్, వికారాబాద్ గారికి పూర్తి అధికారం కలదు.

Sd/-

జిల్లా సంక్షేమ ఆధికారి, వికారాబాద్ జిల్లా

జిల్లా కలెక్టర్ / చైర్మన్, వికారాబాద్ జిల్లా

